మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

సంపుటి : 8
సంచిక : 56
పేజీలు : 3

ఆదివారం
14.09.2025

## వనదుర్గ ఆలయం మూసివేత

**టి మీడియా, సెప్టెంబర్ 13, మెదక్ :**

జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం వద్ద వరద ప్రవాహం మరోసారి పెరిగింది. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి మంజీరానదిలో వరద ఉధృతి పెరిగింది. గర్భగుడి ముందు నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో ఆలయాన్ని మరోసారి అధికారులు మూసివేశారు. ఇటీవలే కురిసిన వర్షాలకు దాదాపు నెల రోజులుగా మూతపడిన ఈ ఆలయం మూడ్రోజుల క్రితమే అమ్మవారి మూలవిరాట్ దర్శనాలు పునః ప్రారంభమయ్యాయి. ఇంతలోనే మరోసారి వరద పెరగడంతో ఆలయాన్ని మూసివేయాల్సి వచ్చింది.



శనివారం తెల్లవారుజామున అర్చకులు అమ్మవారికి అభిషేకం చేపట్టి సహస్రనామార్చన, కుంకుమార్చన అనంతరం ఆలయాన్ని మూసివేశారు. దుర్గామాతకు రాజగోపురంలో పూజలు నిర్వహిస్తున్నారు.

# నేపాల్‌లో.. అల్లర్లు

## నాలుగు రోజుల్లో భారత్‌కు 5వేల మంది రిటర్న్






**టి మీడియా, సెప్టెంబర్ 13, ఢిల్లీ బ్యూరో :**

జెన్-జడ్ నిరసనలతో అల్లకల్లోలమైన నేపాల్‌లో క్రమంగా సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ క్రమంలోనే భారత్?కు తిరిగి వచ్చే సంఖ్య పెరిగింది. గత నాలుగు రోజుల్లోనే 5,000 మందికి పైగా ప్రజలు ఇండో-నేపాల్ సరిహద్దు దాటి భారతదేశానికి చేరుకున్నారు. అలా తిరిగి వచ్చిన వారిలో ఎక్కువ మంది వలస కార్మికులు, వారి కుటుంబ సభ్యులే ఉన్నారు.నేపాల్‌లో జెన్-జడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. రాష్ట్రపతి భవన్, ప్రధాని నివాసం, సుప్రీం కోర్టు మొదలుకొని అనేక ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు ఆందోళనకారులు నిప్పటించారు. మాజీ ప్రధాని కేపీ ఓలీ శర్మ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దీంతో సరిహద్దు భద్రతా దళం ఇండో- నేపాల్ సరిహద్దును మూసివేసింది. భద్రతను రెండింతలు చేశారు. నిరసనలు మొదలైన రెండు రోజులు పాటు ప్రజలు, సరుకుల రవాణాను మంగళవారం వరకు పూర్తిగా నిలిపివేశారు. బుధవారం నుంచి కఠిన తనిఖీలతో సరిహద్దు దాటేందుకు అనుమతులు ప్రారంభించారు. ముందుగా భారత పౌరులను తనిఖీ చేసి స్వదేశంలోనికి ప్రవేశానికి అనుమతి ఇచ్చారు.భారతీయులు సరిహద్దు దాటి రావడం క్రమంగా ప్రారంభమైందని డార్జిలింగ్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ప్రవీణ్ ప్రకాశ్ అన్నారు. సరకు రవాణా వాహనాలు కూడా అనుమతి ఇస్తున్నారని తెలిపారు. సరిహద్దు వద్దు పోలీసులు మోహరించారని పేర్కొన్నారు. ఈ రాకపోకలు సిలిగురి సమీపంలోని ఖరిబారి బ్లాక్?లోని పానిటాంకి, మిరిక్?లోని పశుపతి సరిహద్దు వద్ద జరుగుతున్నాయి. బుధవారం పానిటాంకి ద్వారా 695 మంది, గురువారం 681 మంది, శుక్రవారం 674 మంది, శనివారం మధ్యాహ్నం వరకు 341 మంది భారత్‌లోకి వచ్చారు. మరోవైపు, భారత్ నుంచి నేపాల్‌కి బుధవారం 230 మంది, గురువారం 230 మంది, శుక్రవారం 451 మంది వెళ్లారు. సరుకులతో కూడిన ట్రక్కులు నేపాల్ నుంచి బుధవారం 17, గురువారం 21, శుక్రవారం 37 భారత్‌లోకి ప్రవేశించాయి. అలాగే పశుపతి సరిహద్దు ద్వారా బుధవారం నుంచి శుక్రవారం వరకు మొత్తం 1,900 మంది భారత్‌కు చేరుకున్నారు.డబ్బు సంపాదించాలనే ఆశతోనే నేపాల్?లోని దులాబారి ఫ్యాక్టరీలో పని చేయడం ప్రారంభించాని ఓ వలస కార్మికుడు తెలిపాడు. అకస్మాత్తుగా దేశంలో అల్లర్లు, నిరసనలు, అగ్నిప్రమాదాలు జరిగాయి. ఫ్యాక్టరీ యజమానులు రెండు రోజుల క్రితమే ఫ్యాక్టరీ మూసి వెళ్లిపోయారు. రెండు రోజులు అక్కడే గడిపి, నడుచుకుంటూ చివరకు సరిహద్దుకు చేరుకున్నా' అని తెలిపాడు. మరో వ్యక్తి మాట్లాడుతూ, ఇంట్లో తినడానికి కూడా ఏమీ లేకపోవడంతో రెండు రోజులు కేవలం రైస్ మాత్రమే తిన్నానని చెప్పాడు. భయాందోళనల వాతావరణంలో ఇక ఉండలేక తిరిగి వచ్చానని వాపోయాడు.ఇదిలా ఉండగా, ఈ నిరసనల్లో భారత్‌కు చెందిన ఓ మహిళ మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని గాజియాబాద్‌కు చెందిన రాజేశ్ దేవి గోలా (57), రాంవీర్ సింగ్ గోలా దంపతులు పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించేందుకు ఈనెల 7న నేపాల్‌కు వెళ్లారు. అక్కడ కాఠ్‌మాండూలోని ఓ హోటల్‌లో బస చేశారు. 9వ తేదీ రాత్రి నిరసనకారులు ఈ హోటల్‌ను చుట్టుముట్టి నిప్పంటించారు. దాంతో కిటికీకి కర్టెన్‌ను ముడివేసి నాలుగో అంతస్తు నుంచి కిందికి దిగేందుకు ఈ జంట ప్రయత్నించింది. అది కాస్తా తెగిపోయింది. పైనుంచి పడిపోయి భార్య మృతిచెందగా తీవ్రంగా గాయపడ్డ భర్తను ఆసుపత్రికి తరలించారు.

# మణిపూర్ ప్రజలకు నేనున్నా..

- శాంతితో అభివృద్ధి సాధ్యం
- మణిపూర్‌లో ప్రధాని మోదీ
- రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభం



**టి మీడియా, సెప్టెంబర్ 13,మణిపూర్ :**

మణిపూర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల్లో దశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలున్నాయని, ప్రస్తుతం ఇక్కడ శాంతి నెలకొంటోందని చెప్పారు. శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మణిపూర్ ప్రజలకు తాను ఉన్నారని హామీ ఇచ్చారు. ఈ మేరకు మణిపూర్‌లోని జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైల్వే, రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టులకు కేంద్రం బడ్జెట్ కేటాయింపులను పెంచిందని ప్రధాని మోదీ తెలిపారు. 2014 నుంచి మణిపూర్‌లో కనెక్టివిటీని మెరుగుపరచడంపై తాను ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. భారత్ త్వరలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి మూలకు చేరేలా చూడాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మణిపూర్ ధైర్యం, శౌర్యానికి నిలయంగా ఉందని ప్రశంసించిన ప్రధానమంత్రి, ఇంఫాల్ నుంచి రోడ్డు మార్గంలో చురాచంద్‌పూర్‌కు వెళ్లేటప్పుడు తనకు లభించిన ప్రేమను ఎప్పటికీ మరచిపోలేనని అన్నారు. తాను నిర్వాసితులతో మాట్లాడాని, ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. కొత్త ప్రాజెక్టులు మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ పరంగా ప్రజల జీవితాలను మెరుగుపరుస్తాయని మోదీ పేర్కొన్నారు.కొద్దిసేపటి క్రితం ఈ వేదికపై రూ. 7,300 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశానని మోదీ వెల్లడించారు. అవి మణిపూర్ ప్రజల జీవితాలను, గిరిజన వర్గాల జీవితాలను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. అయితే రూ.7,300 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు. సమ్మిళిత, స్థిరమైన వృద్ధిపై తన ప్రభుత్వం దృష్టి సారించడంలో భాగంగా, రూ. 3,600 కోట్లకు పైగా విలువైన మణిపూర్ అర్బన్ రోడ్లు, డ్రైనేజీ, ఆస్తి నిర్వహణ మెరుగుదల ప్రాజెక్టుకు పునాది వేశారు. రూ.2,500 కోట్లకు పైగా విలువైన ఐదు జాతీయ రహదారి ప్రాజెక్టులు, మణిపూర్ ఇన్ఫోటెక్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్, రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది ప్రదేశాలలో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లకు కూడా ఆయన శంకుస్థాపన చేశారు .

**బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన మోదీ**

అంతకుముందు చురాచంద్‌పూర్ జిల్లాకు చేరుకుని అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు మోదీ. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా, రెండేళ్ల తర్వాత ఇప్పుడు ప్రధాని మోదీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. దీంతో ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్‌లో ఉన్నాయి. మోదీ ఉదయం లెంగ్‌పుయ్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌లో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన ఎయిర్‌పోర్ట్ నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు.

**రెండు రైళ్లు ప్రారంభం**

అంతకుముందు మిజోరాంలో పర్యటించిన మోదీ, 8వేల70 కోట్లతో నిర్మించిన బైరాబి సైరాంగ్ రైల్వే లైన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. 51 కిలోమీటర్ల పొడవైన ఈ కారిడార్ మిజోరాంను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తుంది. 153 వంతెనలు, 45 సొరంగాలు లైన్‌లో ఉన్నాయి. మోదీ ఉదయం లెంగ్‌పుయ్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్నారు. ఐజ్వాల్‌లోని లమ్మువల్ గ్రౌండ్‌లో ఆయన ప్రసంగించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణం కారణంగా ఆయన ఎయిర్‌పోర్ట్ నుంచే వర్చువల్‌గా ప్రాజెక్టులను ప్రారంభించారు. మిజోరాం గవర్నర్ వికె సింగ్, సీఎం లాల్దుహోమా, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లమ్మువల్ గ్రౌండ్‌లో ఉన్నారు.

# కొనసాగుతున్న అల్పపీడనం



## పలు జిల్లాలకు వర్షసూచన

**టి మీడియా, సెప్టెంబర్ 13,అమరావతి బ్యూరో:**

పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో అల్పపీడనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది 48 గంటల్లో దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయవ్య దిశగా కదిలే అవకాశం ఉందని వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఛత్తీస్‌గఢ్, విదర్భ మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు ద్రోణి కొనసాగుతోందన్నారు.వీటి ప్రభావంతో రాష్ట్రంలో ఆదివారం అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని సూచించారు. ఆదివారం శ్రీకాకుళం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

### నిలిచిన రాకపోకలు

అల్పపీడనం కారణంగా విజయవాడలో మోస్తరు వర్షం కురిసింది. దీంతో రాకపోకలు సాగించేందుకు పడుతున్న వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చిన్నపాటి వర్షానికే రోడ్లపై నీరు నిలించింది. అనంతపురం నగరంలో గంటపాటు మోస్తారు భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన కూడళ్లు సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం సర్కిల్ సమీపంలో నీరు పెద్ద ఎత్తున నిలిచి వాహన రాకపోగాలకు ఇబ్బంది ఎదుర్కొంది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవటంతో రోడ్లపై పెద్ద ఎత్తున నీరు నిలిచింది.గుంటూరు నగరంలోకుండపోత వర్షం కురిసింది. నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మహానందిలో భారీ వర్షం కురిసింది. నల్లమల అటవీ ప్రాంతాన్ని ఆనుకొని ఉన్న ఆలయ పరిసరాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో ఆలయంలోని కోనేరులు పొంగిపొర్లాయి. ఆలయ సందర్శనకు వచ్చిన భక్తులు వర్షంలోనే కోనేట్లో స్నానాలు చేస్తూ కేరింతలు కొట్టారు. సాధారణ భక్తులు ఇబ్బందులు పడ్డారు.

**మూడేళ్ల తర్వాత నిండిన గాజుల దిన్నె ప్రాజెక్టు**

కర్నూలు జిల్లాలోని ప్రధాన జలాశయమైన గాజులదిన్నె ప్రాజెక్టు గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పూర్తిగా నిండిపోయింది. మూడేళ్ల తర్వాత ప్రాజెక్టు నిండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పత్తికొండ, దేవనకొండ, ఆస్పరి, మద్దికేర మండలాల్లో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు భారీ వరద వస్తోంది. దీంతో మూడు గేట్లు ఎత్తి పదివేల క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నేటి నిల్వ సామర్థ్యం 4.5 టీఎంసీలు.

### శ్రీశైలం ప్రాజెక్టుకు పెరుగుతున్న వరద

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద పెరుగుతుండటంతో 3 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులోకి 2,20,279 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నుంచి 1,79,,104 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 3 స్పిల్‌వే గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 82,824 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు వదులుతున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 884.10 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 210.51 టీఎంసీలుగా కొనసాగుతోంది.

### నిండుకుండలా సోమశిల

నెల్లూరు సోమశిల జలాశయం నుంచి ఆదివారం పెన్నానది ద్వారా నీటిని దిగువకు విడుదల చేయనున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. 73 టీఎంసీలతో నిండికుండులా సోమశిల జలాశయం ఎగువన కురుస్తున్న వర్షాలకు జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో జలాశయం నిండుకుండల మారింది. ఎగువ నుంచి జలాశయానికి 23 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. జలాశయం నుంచి ప్రస్తుతానికి దిగువకు 13 వేల క్యూసెక్కు ల నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తి సామర్థ్యం 78 టీఎంసీలు కాగా ప్రధాన గేట్ల నుంచి పెన్నా ద్వారా నీటిని విడుదల చేస్తుండడంతో పెన్నా పరివాహక ప్రాంతాలైన అనంతసాగరం, చేజర్ల, ఆత్మకూరు, సంగం, మండలాల ప్రజలను అప్రమత్తం చేశారు. జిల్లాలో వర్షాలు కురవకముందే జలాశయంలోకి నీరు చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యూరియా సరఫరాకు వెబ్‌సైట్ పద్ధతి

- నాగర్‌కర్నూల్‌లో తొలిసారి
- అక్టోబర్ 1 నుంచి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు



**టి మీడియా, సెప్టెంబర్ 13, హైదరాబాద్ బ్యూరో :**

యూరియా సరఫరాకు వెబ్‌సైట్ పద్ధతిని తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా నాగర్‌కర్నూల్ జిల్లాలో అమలు చేయనున్నారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా రైతులకు సంబంధించిన సమాచారాన్ని అప్‌లోడ్ చేస్తున్నారు. డీలర్లు ఈ వెబ్‌సైట్ ఆధారంగానే యూరియాను పంపిణీ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు ఈ నిర్ణయాన్ని కీలక తీసుకున్నారు.

కొన్నిచోట్ల అవసరం లేకున్నా వ్యాపారులు ఎరువుల్ని నిల్వ చేస్తుండటాన్ని అధికారులు గుర్తించారు. వెబ్‌సైట్ విధానం ద్వారా అవసరమైన మేర యూరియా సరఫరా జరిగేలా చర్యలు చేపట్టనున్నారు. జిల్లాలో రైతు ఎక్కడ యూరియా తీసుకున్నా, ఎన్ని బస్తాలు తీసుకున్నా ఈవెబ్‌సైట్ ద్వారా తెలుస్తుందని అధికారులు వివరించారు. నాగర్? కర్నూల్? జిల్లాలో వ్యవసాయ శాఖ వద్ద 3.13 లక్షల మంది రైతులకు సంబంధించి పూర్తి సమాచారం ఉంది. అక్టోబరు 1వ తేదీ నుంచి ఈ పద్ధతి ద్వారా యూరియా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఏవిధంగా పంపిణీ చేస్తారంటే?**

యూరియా డిస్ట్రిబ్యూషన్ ఇన్ నాగర్‌కర్నూల్ అనే పేరుతో ఉన్న వెబ్‌సైట్‌కు సంబంధించి డీలర్లు, ఏవోలు, ఏఈవో తదితర అధికారులకు లాగిన్లు ఇస్తారు. రైతు పేరు, పట్టాదారు పాసుబుక్?, మండలం, గ్రామం, రైతు సెల్?ఫోన్? నంబరు, ఎన్ని ఎకరాలు తదితరాల సమాచారం వ్యవసాయ శాఖ ఉంది. ఈ సమాచారమంతా ఈ వెబ్‌సైట్‌లో ఉంచుతారు. మొక్కజొన్న పంటకు ఎకరాకు నాలుగు బస్తాలు, వరికి ఎకరాకు 2 బస్తాలు, మిగిలిన వాటికి ఎకరాకు ఒక్క బస్తా ప్రకారం అందులో నమోదు చేసి ఉంచుతారు.ఒకరైతుకు ఉన్న భూమి ఆధారంగా ఎన్ని బస్తాలకు అర్హుడు అనేది ఎంటర్ చేస్తారు. దీంతో ఏ రైతు ఎన్ని బస్తాలు తీసుకెళ్లారనే వివరాలు డిస్?ప్లే అవుతాయి.
రైతులు ఏ పంటలు వేశారనే వివరాలను ఏఈవోలు

మిగతా 3లో..

## నిర్వహణపై నిర్ణయాధికారం మాదే

**సుప్రీంకోర్టులో ఈసీ కౌంటర్ అఫిడవిట్**

3లో..

# 18 ఏళ్లుగా మిస్టరీగానే

## ఆయేషా మీరా తల్లిదండ్రులకు సీబీఐ నోటీసులు

**టి మీడియా, సెప్టెంబర్ 13, విజయవాడ :**

18 సంవత్సరాల క్రితం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని మహిళల వసతిగృహంలో జరిగిన బి.ఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో మరో పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును పునర్విచారించిన సీబీఐ సత్యంబాబుపై పెట్టిన ఐపీసీ 376, 302 సెక్షన్లపై ఈ నెల 19న విజయవాడలోని సీబీఐ న్యాయస్థానానికి హాజరై ఏమైనా అభ్యంతరాలుంటే చెప్పాలని ఆయేషామీరా తల్లిదండ్రులు షంషాద్‌బేగం, సయ్యద్ ఇక్బాల్ బాషాలకు నోటీసులు పంపింది. ఈ కేసులో సీబీఐ నివేదిక వివరాలు తమకు ఇవ్వలేదని, కోర్టు విచారణకు హాజరు కాలేమంటూ ఆయేషా తల్లిదండ్రులు సమాధానం ఇచ్చారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.





**2007 డిసెంబరు 27న హత్యకు గురి**

2007 డిసెంబరు 27న రాత్రి ఇబ్రహీంపట్నంలోని మహిళల వసతిగృహంలో విద్యార్థిని ఆయేషా మీరా హత్యకు గురయ్యారు. ఈ కేసులో సత్యంబాబును 2008 ఆగస్టులో అరెస్టు చేశారు. విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు అతడికి జీవితఖైదు విధించగా, 2017 మార్చి 31న హైకోర్టు ఈ కేసును కొట్టివేసి సత్యంబాబుని నిర్దోషి అంటూ తీర్పు ఇచ్చింది. దీనిపై ఆయేషా తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించగా కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించారు. 2018లో పునఃదర్యాప్తు బాధ్యతలు తీసుకున్న సీబీఐ 3 నెలల క్రితం నివేదికను హైకోర్టుకు అందజేసింది. అయితే ఆ నివేదికను తమకు ఇవ్వాలంటూ ఆయేషా మీరా తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయాన్ని దిగువ కోర్టులో తేల్చుకోవాలన్న హైకోర్టు సూచన మేరకు విజయవాడలోని సీబీఐ న్యాయస్థానంలో పిటిషన్ వేసినా వారికి ఇంతవరకు నివేదిక ఇవ్వలేదు.

**కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నాం**

సీబీఐ విచారణ కావాలని తామే హైకోర్టులో పిటిషన్ వేశామని ఆయేషా మీరా తల్లిదండ్రులు షంషాద్ బేగం, సయ్యద్ ఇక్బాల్ బాషా గుర్తుచేశారు. సీబీఐ నివేదికలో ఏముందో తెలియకుండా తాము ఎలా స్పందిస్తామని వారు ప్రశ్నించారు. తమ మత విశ్వాసాలకు భిన్నంగా ఖననం చేసిన ఆయేషా మీరా శరీర భాగాలను అప్పగించామని, నెల రోజుల్లో తిరిగి ఇస్తామని చెప్పి, 6 ఏళ్లు అయినా తమకు అప్పగించలేదని అన్నారు. ఈ కేసు పురోగతి వివరాలు చెప్పాలంటూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నామని కాని ఎలాంటి ఉపయోగం లేదని వారు వాపోయారు. ఈ నేపథ్యంలో సీబీఐ న్యాయస్థానంలో జరిగే విచారణకు హాజరుకాలేమంటూ ఆయేషా మీరా తల్లిదండ్రులు స్పష్టం చేశారు.



## కొత్త కోర్టు భవనాన్ని ఏర్పాటు చేయండి

**టీ మీడియా ,సెప్టెంబర్ 13 ,దేవరకద్ర:**

మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలో కొత్త కోర్టు భవనం కొరకు తెలంగాణ సచివాలయంలో లా సెక్రెటరీ పాపిరెడ్డి ని కలసి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో దసరా పండగ నాటికి కోర్ట్ ఏర్పాటు చేసే విధంగా, కోర్ట్ ఏర్పాటు పక్రియ వేగవంతం చేయాలని కోరిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన లా సెక్రెటరీ పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- బీజేపీ ఓబిసి మోర్చా

**టీ మీడియా,సెప్టెంబర్ 13,రామగుండం ప్రతినిధి :**



కబ్జాదారుల నుండి కోట్లు విలువ చేసే సింగరేణి స్థలాన్ని దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్న కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా శనివారం రామగుండం ఎమ్మార్వో శ్రీపాద ఈశ్వర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గోదావరిఖని మార్కండేయ కాలనీ,ని నడి ఒడ్డున పోచమ్మ మైదానం లాగా కోట్లు విలువ చేసే భూమి కబ్జకు గురైన పట్టించుకునే నాధుడు కరువైనాడు,మరో పోచమ్మ మైదానం లాగా 677,సర్వేనెంబర్ కోట్లు విలువ చేసే కార్పొరేషన్ ఆఫీస్ అనుకొని.గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్డు ఆనుకొని సింగరేణి భూమి కబ్జాదారుల చేతిలో పడి దొంగ రిజిస్ట్రేషన్స్ చేసుకొని కబ్జాకు గురైంది.అప్పటి సింగరేణి అధికారులు, రెవెన్యూ అధికారుల చేతివాటం వలన,దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు.పట్టించుకోని వాస్తవాలు బయటకు తీసి, కోట్లు విలువ చేసే సింగరేణి భూమిని కాపాడాలని.కబ్జాదారులు ఎవరో దొంగ రిజిస్ట్రేషన్స్ చేసుకున్నది ఎవరో ఆ బడా బాబులను,బయట పెట్టాలీ దొంగ రిజిస్ట్రేషన్స్ చేసుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలీ,ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులుతో సర్వే చేయించి దర్యాప్తు చేయించి వాస్తవాలు బయట పెట్టాల్సిందిగా ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మార్వో స్పందిస్తూ సర్వే చేయించి వాస్తవాలు బయటకు తీసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో శ్రీపాద ఈశ్వర్ అన్నారు.ఈ కార్యక్రమంలో పిడుగు కృష్ణ ముదిరాజ్ మాజీ కార్పొరేటర్,భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జక్కుల నరహరి,బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ మామిడి వీరేశం,అడ్డగుంట మండలం మాజీ ప్రధాన కార్యదర్శి బుంగ మహేష్, ఓబీసీ మోర్చా జిల్లా మాజీ కార్యదర్శి అందే రాజ్ కుమార్,బిజెపి నాయకులు తోట రవి తదితరులు కలిశారు.

## కూకట్‌పల్లి హత్య కేసు..

## జార్ఖండ్‌లో నిందితుల అరెస్ట్

**టి మీడియా, సెప్టెంబర్ 13, హైదరాబాద్ బ్యూరో:**

కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ భార్య రేణు అగర్వాల్ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ స్పెషల్ టీమ్ జార?ండ్‌కు వెళ్లి నిందితులను అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం నిందితులిద్దరిని హైదరాబాద్‌కు తరలిస్తున్నారు.రాకేశ్ అగర్వాల్, రేణు అగర్వాల్ (50) దంపతులకు ఫతేనగర్‌లో స్టీల్ దుకాణం ఉంది. కుమార్తె తమన్నా ఇతర రాష్ట్రాల్లో చదువుతోంది. కుమారుడు శుభంతో కలిసి రేణు దంపతులు నివసిస్తున్నారు. స్వాన్ లేక్‌లోనే ఉండే రేణు బంధువుల ఇంట్లో జార?ండ్‌కు చెందిన రోషన్ తొమ్మిదేళ్లుగా పనిచేస్తున్నాడు. అతడు జార?ండ్‌లోని తన గ్రామానికే చెందిన హర్ష్‌ను కొన్ని రోజుల క్రితం రేణు ఇంట్లో వంట మనిషిగా పనికి కుదిర్చాడు.బుధవారం ఉదయం రేణు భర్త రాకేశ్, కొడుకు శుభం దుకాణానికి వెళ్లగా.. ఇంట్లో రేణు ఒక్కరే ఉన్నారు. సాయంత్రం ఐదింటికి భర్త, కుమారుడు ఫోన్ చేసినా ఆమె స్పందించలేదు. ఏడు గంటల సమయంలో రాకేశ్ ఇంటికొచ్చి తలుపు తట్టినా తీయకపోవడంతో ప్లంబర్‌ను పిలిపించి, వెనుక వైపు నుంచి లోపలికి పంపించి తలుపు తీయించారు. ఇంట్లోకి వెళ్లిచూడగా హాల్లో రేణు కాళ్లు, చేతులు కట్టేసి ఉన్న స్థితిలో రక్తపు మడుగులో పడి ఉన్నారు.తల, ఇతర శరీర





భాగాలపై తీవ్ర గాయాలున్నాయి. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హర్ష్, రోషన్‌లే ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో నిర్ధారణ అయ్యింది. రేణును నిందితులు తాళ్లతో బంధించి.. డబ్బులు, నగలు ఎక్కడున్నాయో చెప్పాలంటూ చిత్రహింసలు పెట్టినట్లు తెలుస్తోంది. అనంతరం కూరగాయల కత్తులతో గొంతు కోసి, కుక్కర్‌తో తలపై గట్టిగా కొట్టి చంపారు.ఇంట్లోని లాకర్లను బద్దలు కొట్టి అందినకాడికి డబ్బు, నగలు సూట్‌కేసులో సర్దారు. ఖాళీ చేతులతో వచ్చిన ఇద్దరూ సూట్‌కేసుతో తిరిగి వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డయింది. హత్య చేసిన అనంతరం రక్తపు మరకలతో ఉన్న దుస్తులను ఇంట్లోనే వదిలేసి స్నానం చేశారు. వేరే దుస్తులు ధరించారు. ఇంటికి తాళం వేసి రాకేశ్ కుటుంబానికే చెందిన స్కూటీపై పరారయ్యారు. నిందితుల కోసం పోలీసులు ఐదు బృందాలుగా ఏర్పడి గాలించారు. ఇవాళ జార?ండ్‌లో అదుపులోకి తీసుకున్నారు.

## లొంగిపోయిన మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు

### సుజాతక్కపై రూ.కోటి రివార్డు

**టి మీడియా, సెప్టెంబర్ 13,హైదరాబాద్ బ్యూరో :**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్? సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. మోస్ట్? వాంటెడ్? సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమ బెంగాల్?లో 2011లో జరిగిన ఎన్?కౌంటర్?లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్?జీ భార్యనే సుజాతక్క. 1984లో కిషన్‌జీని ఆమె వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఛత్తీస్?గఢ్? సౌత్? సబ్? జోనల్? బ్యూరో ఇన్?ఛార్జిగా ఉన్నట్లు సమాచారం. సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు.సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్? వెల్లడించారు. ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు అని తెలిపారు. ఆమె మొదట్లో ఆర్?ఎస్?యూ, జన నాట్యమండలిలో పని చేసేవారని అన్నారు. 1996లో కమాండర్?గా విధులు నిర్వహించారన్నారు. 2001లో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా





పని చేశారని పేర్కొన్నారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారని చెప్పారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తామని వెల్లడించారు. మావోయిస్టులు జన జీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నామని స్వాగతం పలికారు. ఆపరేషన్ ఖగార్ చేపట్టిన తరువాత చాలా మంది మావోయిస్టులు లొంగిపోతున్నారని డీజీపీ జితేందర్? తెలిపారు.జితేందర్?, తెలంగాణ డీజీపీఎన్?కౌంటర్?లో 22 మంది చనిపోయారు : గతేడాది రాష్ట్రంలో జరిగిన ఎన్?కౌంటర్లలో 22 మంది మావోయిస్టులు చనిపోయారని డీజీపీ జితేందర్? తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకు వివిధ ఎన్?కౌంటర్లలో 10 మంది చనిపోయారన్నారు. గతంలో కూడా చర్చలు జరిగాయని, ఎలాంటి ప్రగతి సాధించలేదని చెప్పారు. ఆపరేషన్? ఖగార్? దృష్ట్యా తమను తాము కాపాడుకునేందుకు చర్చలకు వస్తున్నారని డీజీపీ హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ కమిటీలో 11 మంది తెలంగాణ వాసులు : తెలంగాణ కమిటీలో ప్రస్తుతం 73 మంది మావోయిస్టులు ఉన్నారని ఇంటెలిజెన్స్? డీజీ శివధర్? రెడ్డి తెలిపారు. అందులో రాష్ట్రానికి చెందినవారు 11 మంది కాగా, ఇతర రాష్ట్రాల వారు 62 మంది ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులపై ఇతర రాష్ట్రాల్లో కేసులు ఉంటే వారితో మాట్లాడతామన్నారు. లొంగిపోయిన మావోయిస్టుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని కోరుతామని ఆయన వివరించారు.ఇప్పటికే మావోయిస్టు పార్టీలో ఉన్న ప్రధాన నేతల్లో కొందరిని ఆపరేషన్? ఖగార్?లో భాగంగా ఎన్?కౌంటర్?లో చంపేశారు. ఇప్పటికే చాలా మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. ఈ మధ్యకాలంలో 17 మంది మావోయిస్టులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆపరేషన్? ఖగార్?ను ఆపే ప్రసక్తే లేదని కేంద్రహోంశాఖ ఇప్పటికే స్పష్టం చేసింది. 2026 మార్చి 31 వరకు మావోయిస్టులను పూర్తిగా ఏరివేయడమే ఈ ఆపరేషన్ లక్ష్యం.



## యూరియా అందించడంలో ప్రభుత్వం వైఫల్యం

- సేవ పక్షం రాష్ట్ర కో కన్వీనర్ రాజశేఖర్ రెడ్డిలి

**టీ మీడియా, సెప్టెంబర్ 13 ,వనపర్తి బ్యూరో :**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవాపక్షం 2025 పేరిట చేపట్టబోయే కార్యక్రమాలపై శనివారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అధ్యక్షతన సేవాపక్షం-2025 వనపర్తి జిల్లా స్థాయి కార్యశాల (వర్క్ షాప్) నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సేవాపక్షం రాష్ట్ర కో కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా 12 ఏళ్లుగా భారత ప్రధాన మంత్రిగా సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా దేశ సేవలో నిమగ్నమై ఉన్న నరేంద్ర మోడీ గారి జన్మదినం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు సేవాపక్షం 2025 సేవా కార్యక్రమాలను విజయవంతంగా చేయాలని పిలుపునిచ్చారు.

**సేవ పక్షం 2025 కార్యక్రమాలు**

ఈ నెల 14 ,15 న మండల స్థాయి కార్యశాల నిర్వహణ , 17న ప్రతి మండల, మున్సిపల్ కేంద్రాలలో రక్తదాన శిబిరాలు.18న ఉన్నత పాఠశాలలు లేదా కళాశాలలో విద్యార్థినులచే ఆత్మ నిర్భర్భారత్ వికసిత్ భారత్ ఇతివృత్తంగా చిత్రలేఖన పోటీలు. 25 పోలింగ్ బూత్ స్థాయిలో జనసంఘ వ్యవస్థాపకులు దీన్ దయాల్ ఉపాధ్యాయ్ గారిక్ నివాళు లర్పించడంజిల్లాస్థాయిలో ఖాదీ స్టాల్, డాక్యుమెంటరీ ప్రదర్శన ,మేధావులతో సమావేశ నిర్వహణ , 27 దివ్యాంగులకు సన్మానం ఉపకరణాల పంపిణీ 28 ప్రభుత్వ అవార్డు పొందిన విశిష్ట వ్యక్తులకు సన్మానం .అక్టోబరు 2 జాతిపిత మహాత్మా గాంధీ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పుష్పాంజలి మరియు ఖాది వస్త్రాల కొనుగోలు కార్యక్రమాలను ప్రతి ఒక్కరు కూడా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశంలో ముఖ్యఅతిథి డి నారాయణలు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి, బి శ్రీశైలం ,మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి గౌని హేమారెడ్డి శ్రీనివాస్ గౌడ్ పెద్దిరాజు వారణాసి కల్పన అక్కల రామన్ గౌడ్సుమిత్రమ్మ రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి పి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దసరాకు కాచిగూడ నుంచి ప్రత్యేక రైలు

### ఈ నెల 20 నుంచి వచ్చే నెల 5 వరకు

**టి మీడియా, సెప్టెంబర్ 13, హైదరాబాద్:**

దసరా పండుగ నేపథ్యంలో సౌత్? సెంట్రల్? రైల్వే కాచిగూడ స్టేషన్ నుంచి పలు రైళ్లు నడుపుతుంది. హైదరాబాద్? నగరవాసులు ఏటా పండుగలను తమ కుటుంబంతో కలిసి సంతోషంగా జరుపుకోవడానికి స్వస్థలాలకు బయలుదేరి వెళతారు. ఈ సందర్భంలో ఆర్టీసీ, ప్రైవేట్ బస్సుల్లో కంటే ఎక్కువగా రైళ్లకు డిమాండ్ ఉంటుంది. పండుగల నేపథ్యంలో రైల్వే ఉన్నతాధికారులు కొన్ని రైళ్లను ఇప్పటికే ముందస్తుగా ప్రకటించారు.



**దేశవ్యాప్తంగా**

కాచిగూడ నుంచి రైళ్లు ఆయా జిల్లాలు, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలకు, ఆంధ్రప్రదేశ్?కు అనేక రైళ్లను నడుపుతున్నారు. వీటికి అదనంగా దసరా, దీపావళి, ఛత్ పండుగల కోసం మరిన్ని రైళ్లను ప్రత్యేకంగా ప్రకటించారు. డిమాండ్‌కు అనుగుణంగా రానున్న రోజుల్లో మరిన్ని రైళ్లను నడపనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

**పాత వాటికి అదనం**

కాచిగూడ-బికనేర్ , కాచిగూడ-మురుదేశ్వర్ , కాచిగూడ-నాగర్‌సోల్ (07055) ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 20 నుంచి వచ్చే నెల 5 వరకు నడపనున్నట్లు ప్రకటించారు.

ప్రతి శనివారం కాచిగూడ-మధురై ఎక్స్‌ప్రెస్ రైలును నడుపుతున్నారు. అది ఈరోడ్, సేలం(తమిళనాడు) మీదుగా వెళుతుంది. పండుగకు ప్రకటించిన కాచిగూడ-మధురై ఈనెల 20 నుంచి నవంబరు 26 వరకు అరుణాచలం మీదుగా సేవలు అందిస్తోంది.

గోమతినగర్ నుంచి మహబూబ్‌నగర్ కు ప్రత్యేక రైళ్లను ఈ నెల 28 నుంచి నవంబర్ 3 వరకు నడపనున్నట్లు రైల్వే తెలిపింది. రోజువారీ రైళ్లు 100 కు పైగా నడపనున్నారు. ప్రయాణికులు 47 వేలకు వరకు ఉంటారని అంచనా వేస్తున్నారు. పండుగ కోసం ప్రత్యేకంగా 4 రైళ్లు ఉన్నాయి. హైదరాబాద్? నగరం నలుమూలలా నుంచి చర్లపల్లి రైల్వే స్టేషన్ రాకపోకలకు ఆర్టీసీ 200కుపైగా సర్వీసులు నడుపుతోంది. సికింద్రాబాద్, బోరబండ, మెహిదీపట్నం, అఫ్జల్‌గంజ్, పటాన్‌చెరు వంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు గమ్యం యాప్ సహాయంతో బస్సుల్లో చర్లపల్లి రైల్వే టెర్మినల్?కు చేరుకొని సేవలను అందుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. స్పెషల్? ట్రైన్స్? నడిపే సందర్భంలో అదనపు బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు.

**చర్లపల్లి-మెహిదీపట్నం**

సికింద్రాబాద్, పంజాగుట్ట, బంజారాహిల్స్, మెహిదీపట్నం, ఈసీఐఎల్ బస్టాప్, మల్లాపూర్, హబ్సిగూడ చేరుకుంటాయి. స్టేషన్ నుంచి ఉదయం 5.15 గంటల నుంచి మధ్యాహ్నం 2.50 వరకు అందుబాటులో ఉండగా స్టేషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి 7.35 గంటల వరకు ఉన్నాయి.

**చర్లపల్లి నుంచి మెహిదీపట్నం**

ఈసీఐఎల్ బస్టాండ్, బంజారాహిల్స్, మెహిదీపట్నం, హెచ్‌బీ కాలనీ, మల్కాజిగిరి, సికింద్రాబాద్. ఉదయం 6.30 గంటల నుంచి సాయంత్రం 4.25 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. స్టేషన్‌వైపు ఉదయం 11.55 గంటల నుంచి రాత్రి 9.35 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

250%జ% (చర్లపల్లి-సికింద్రాబాద్): వయా హెచ్‌సీఎల్ క్రాస్‌రోడ్స్, హబ్సిగూడ, మల్లాపూర్, సికింద్రాబాద్ చేరుకుంటాయి. చర్లపల్లి స్టేషన్ నుంచి నగరంలోకి ఉదయం 4.20 గంటల నుంచి రాత్రి 11.05 గంటల వరకు అందుబాటులో ఉండగా స్టేషన్ వైపు బస్సులు ఉదయం 4.25కు ప్రారంభమై రాత్రి 11.30 గంటల వరకు ఉంటాయి.

## యూరియా కొరత తీర్చకుంటే ఆందోళన

- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్

**టీ మీడియా సెప్టెంబర్ 13 వనపర్తి బ్యూరో :**




జిల్లాలో యూరియా కొరత తీర్చకుంటే సిపిఐ రైతులకు మద్దతుగా ఆందోళన బాట పడుతుందని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ హెచ్చరించారు. శనివారం సిపిఐ ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రం రాష్ట్రానికి కేటాయించిన యూరియా సకాలంలో విడుదల చేయకపోవటమే కారణమన్నారు. కానీ కాంగ్రెస్ బిజెపి ఆధిపత్య పోరాటంలో రైతులు నష్టపోతారని గుర్తించాలన్నారు. కేటాయించిన యూరియా మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలన్నారు. వనపర్తి జిల్లా పానగల్, ఆత్మకూరు, గోపాల్పేట, గణపురం మండలంలో రైతులు రోడ్డెక్కారని గుర్తు చేశారు. పిఎసిఎస్ లు ప్రైవేట్ షాపుల వద్ద రైతుల క్యూలు కనిపిస్తూనే ఉన్నాయన్నారు. సకాలంలో యూరియా వేయకపోతే పైరు పెరగక దిగుబడి రాదని రైతులు ఆందోళన చెందుతున్నారు అన్నారు. తగినంత యూరియా రైతులకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వరి పైరుకు అవసరానికి మించి యూరియా వాడుతున్నారని ప్రభుత్వం ప్రచారం చేస్తుందని రైతులకు అవగాహన మాత్రం కల్పించడం లేదన్నారు. తగినంత మోతాదు వాడేట్లుగా చైతన్యం చేయాలన్నారు. సమస్య పరిష్కరించకపోతే సిపిఐ ఆందోళన చేస్తుందని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్, సి.ఎన్ శెట్టి, వంశీ, శివ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన భోజనం, విద్యను అందించాలి

- అదనపు కలెక్టర్ఎన్. ఖీమ్యా నాయక్

**టీ మీడియా,సెప్టెంబర్ 13 వనపర్తి బ్యూరో :**



శనివారం వనపర్తి మండలం, పెద్దగూడెంలోని మహాత్మా జ్యోతిబాపూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ప్రిన్సిపాల్ మరియు సిబ్బందితో మాట్లాడారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వంట గది, నిల్వ గది పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గదిని, నిల్వ గదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వంట చేసేవారు వంటకు ముందు చేతులను శుభ్రంగా కడుక్కొని వంటలు ప్రారంభించాలన్నారు. వంట సిబ్బందికి వైదల్ పరీక్షలు చేయించారా లేదా అని విచారించారు. కూరగాయలు, వంట నూనె నాణ్యత, బియ్యం సన్న రకమా కాదా అని స్వయంగా పరిశీలించారు. తాగునీటి సౌకర్యాలను తనిఖీ చేశారు. అనంతరం, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.డి.సి.ఓ శ్రీవేణి, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఫుడ్ సూపర్వైజర్ స్టెల్లా ఉన్నారు.



## లోక్ అదాలత్‌లో 408 కేసులు కొట్టివేత

**టీ మీడియా, సెప్టెంబర్ 13, ఆత్మకూర్ :**

వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 408 కేసులు కొట్టివేసినట్టు మెజిస్ట్రేట్ జె శిరీష తెలిపారు. ఇందులో 36 క్రిమినల్ కేసులు, ఐదు సివిల్ కేసులు, 14 బ్యాంకు బ్లాంక్ చెక్ కేసులు, 14 డీడీలు, న్యూసెన్స్ కేసులు, కొట్టి వేసినట్టు జడ్జి తెలిపారు. దీంతో ప్రభుత్వానికి 27,67,633 రూపాయలు, డీడీలు న్యూసెన్స్ కేసుల రూపంలో 1,62,800 ఆదాయం వచ్చినట్టు కోర్టు వర్గాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో జడ్జ్ శిరీష తో పాటు న్యాయవాదులు విజయ భాస్కర్ రెడ్డి, అశోక్ కుమార్, జీకే రాములు, ముక్తేశ్వర్ తో పాటు కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.40 లక్షల దారి దోపిడీ కేసులో ట్విస్ట్

## ప్రధాన సూత్రధారి కారు డ్రైవరే

**టి మీడియా, సెప్టెంబర్ 13,శంకరపల్లి :**
వికారాబాద్ జిల్లా శంకరపల్లి పరిధిలో జరిగిన దారి దోపిడీ ఘటనలో పోలీసులు ఏడుగురుని అరెస్టు చేశారు. వారిని జడ్చర్లలో అర్ధరాత్రి అదుపులోకి తీసుకున్నారు. ఈ దోపిడికి ప్రధాన సూత్రధారి స్టీల్? వ్యాపారి డ్రైవర్? మధుగా పోలీసులు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన విషయాలను పోలీసులు వెల్లడించారు.తన గ్యాంగ్?కు ముందే సమాచారం : వికారాబాద్? వెళ్లి నగదు తీసుకొస్తున్న విషయాన్ని తన గ్యాంగ్?కు మధు ముందే సమాచారం అందించాడు. దీంతో వారు దాడి చేశారు. ఈ ఘటనలో మధు, సాయిబాబాపై దాడి చేసినట్లు నటించి, నగదు బ్యాగుతో దుండగులు పరారయ్యారు. ఇలా కారులో పరారవుతుండగా వారిని వెంబడిస్తున్నారనే భయంతో వెనక చూసేసరికి కొత్తపల్లి వద్ద కారు బోల్తా పడింది.నగదు తీసుకొస్తుండగా దుండగులు దోపిడీ చేసి పరారైనట్లు యజమాని రాకేశ్?



అగర్వాల్‌కు ప్రధాన సూత్రధారి మధు ఫోన్? చేసి చెప్పాడు. ఈ కేసులో సూత్రధారి మధు, దోపిడీకి పాల్పడ్డ నలుగురు నిందితులను, కారును రెంట్?కు ఇచ్చిన యజమానితో పాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.

**అసలేం జరిగిదంటే?**
మేడ్చల్ జిల్లా కీసరకు చెందిన రాకేశ్ అగర్వాల్ స్టీల్ వ్యాపారం చేస్తుంటాడు. వికారాబాద్‌లో ఇటీవలి డెలివరీకి సంబంధించి రూ.40 లక్షలు రావాల్సి ఉండగా, తీసుకురమ్మని తన డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తిని పంపాడు. డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబా శుక్రవారం ఉదయం డబ్బు తీసుకుని వస్తుండగా, హైదరాబాద్ శివారు శంకరపల్లి మండలం హుస్సేన్‌పూర్-పర్వేద గ్రామాల మధ్యలోకి రాగానే వెనక నుంచి ఓ కారు వచ్చి ఢీకొట్టింది.

**అద్దం పగులగొట్టి, కారం చల్లి బెదిరింపులు**
మధు, సాయికుమార్ తేరుకునేలోపే అదే కారు ముందుకెళ్లి రోడ్డుకు అడ్డంగా తిరిగింది. డ్రైవరు సీటులో ఒకరుండగా, మాస్కులు ధరించిన ముగ్గురు తుపాకీ, కత్తులతో బెదిరించారు. రాయితో బాధితులు ఉన్న కారు అద్దం పగులగొట్టి, కంట్లో కారం చల్లి బెదిరించిన దుండగులు, డబ్బుల బ్యాగుతో పరారయ్యారు. అయితే నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తపల్లి చేరుకున్న తర్వాత కారు మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. నోట్ల కట్టలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఇదంతా గమనించిన స్థానికులు దగ్గరకు వచ్చి ఆరా తీసేలోపే ఇద్దరు చేతికందిన డబ్బు సంచితో పరిగెత్తారు.బోల్తా పడిన కారులో నుంచి మరో ఇద్దరు బయటకు వచ్చేలోగానే స్థానికులు అక్కడ గుమిగూడారు. ఏం జరిగిందని ఆరా తీయగా, తాము డబ్బు తెస్తుండగా కొందరు దాడి చేసి లాక్కోడానికి ప్రయత్నించారని చెప్పారు. తప్పించుకొని పారిపోతుండగా ఇలా జరిగిందని బుకాయించారు. జనం పోగవ్వడాన్ని గమనించి ఇద్దరూ నగదు వదిలేసి పారిపోయారు. నిందితుల్లో ఒకరు అప్పటికీ డ్రామా ఆపలేదు. తన డబ్బుతో ఇద్దరు పారిపోతున్నారంటూ ఓ స్థానిక వ్యక్తి బైక్ తీసుకోబోయాడు.

**కారులో డబ్బు పంచుకుంటుండగా**
అతడు ఇవ్వకపోవడంతో బైక్‌పై కూర్చుని తనని తీసుకెళ్లాలన్నాడు. అయినా నిరాకరించడంతో నడుచుకుంటూనే పరారయ్యారు. బాధితులు మధు, సాయిబాబా ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు గ్రామస్థుల నుంచి డబ్బు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు డమ్మీ తుపాకీ ఉపయోగించినట్లు గుర్తించారు. బోల్తా పడ్డ కారులో నుంచి చిన్న కపాలాలతో చేసిన దండ, మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఉపయోగించిన కారు జడ్చర్లకు చెందిన వ్యక్తిదని, నెంబర్ ప్లేటు మార్చినట్లు పోలీసులు గుర్తించారు. కారు యజమానిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెలుగు చూసింది. దాంతో ప్రధాన సూత్రధారి మధు సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు.

## స్లాబ్ దశకు ఇందిరమ్మ ఇళ్లు

- బిల్లులు రాక లబ్ధిదారుల ఎదురుచూపులు
- సాంకేతిక కారణాలతో నిరీక్షణ



**టి మీడియా, సెప్టెంబర్ 13, హైదరాబాద్ బ్యూరో:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ పథకం, సొంత స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి కలలను సాకారం చేసేందుకు ఈ పథకం ప్రారంభించారు. అయితే కొందరు లబ్ధిదారులకు బిల్లుల మంజూరు కావడంలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో వారిని ఆందోళనకు గురిచేస్తోంది. అధికారులు సాంకేతిక సమస్యలను కారణంగా రావడంలేదని తెలిపారు. దీంతో నెలల తరబడి ఈ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో లబ్ధిదారుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయి.

**జాప్యం అవుతున్న మంజూరు బిల్లులు**
కరీంనగర్? జిల్లా మల్యాల మండలంలో 403 ఇళ్లు మంజూరు అయ్యాయి. కానీ 293 మాత్రమే నిర్మాణంలో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. పైలట్? ప్రాజెక్టుగా ఎంపిక చేసిన సర్వాపూర్ గ్రామంలో 110 మంది లబ్ధిదారుల్లో 18 మంది ఇళ్లు నిర్మించుకోబోమని రాతపూర్వంగా తెలిపినట్లు ఎంపీడీవో స్వాతి తెలిపారు .అయితే ఇప్పటికే కొందరి పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ ఎల్?-3 కింద నమోదు చేయడంతో సాంకేతికంగా ఎన్నో ఆటంకాలు ఏర్పాడుతున్నాయి. దీనికి ఫలితంగా బిల్లుల మంజూరులో జాప్యం జరుగుతోంది. త్వరలో సాంకేతిక సమస్యలను సరి చేసి లబ్ధిదారులందరికీ త్వరితగతిన బిల్లులు మంజూరయ్యేలా ఇంజినీరింగ్? అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో వెల్లడించారు.

# యాప్' ద్వారానే అన్ని డీల్స్

## చర్లపల్లి డ్రగ్స్ కేసులో వెలుగుచూసిన రహస్యం

**టి మీడియా, సెప్టెంబర్ 13, హైదరాబాద్:**
సంచలనం సృష్టించిన చర్లపల్లి మత్తు మందుల కేసులో విస్మయకర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. చర్లపల్లి ప్రాంతంలోని వాగ్దేవి కెమికల్? ఫ్యాక్టరీలో తయారు చేసిన మాదకద్రవ్యాలను ఎప్పుడు? ఎక్కడ? ఎలా? విక్రయించారనేది దర్యాప్తు క్రమంలో వెల్లడైంది. ఫ్యాక్టరీ నిర్వాహకుడు శ్రీనివాస్ విజయ్ ఓలేటి హైదరాబాద్‌లోనే ఎండీ డ్రగ్‌ను పలు విడతలుగా విక్రయించినట్లు తేలింది. మహారాష్ట్రకు చెందిన ఫైజల్‌ఖాన్ అనే నిందితుడికి గత జులై నుంచి ఆగస్టు వరకు 20 కిలోల ఎండీ డ్రగ్‌ను విక్రయించినట్లు బహిర్గతమైంది.ఆగస్టు 18న నాచారం ప్రాంతంలోనే 7కిలోల మాదకద్రవ్యాల్ని అప్పగించాడు. శ్రీనివాస్ విజయ్ టాటాపంచ్ వాహనంలో వచ్చి మాదకద్రవ్యాల్ని అప్పగించినట్లు సీసీ పుటేజీలో నమోదైంది. ఆగస్టు 27న ఫైజల్‌ఖాన్ లక్డీకాపూల్‌లోని ద్వారకా హొటల్ సమీపంలో విజయ్ శ్రీనివాస్‌కు రూ.28లక్షల నగదును అప్పగించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సమయంలో డస్టర్ వాహనాన్ని వినియోగించినట్లు తేలింది. మాదకద్రవ్యాల్ని విక్రయించేందుకు నిందితులు బొటిమ్ యాప్ ద్వారా సంభాషించినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయ్యింది.ఈనెల 3న ఫైజల్‌ఖాన్ ఎండీ డ్రగ్ డీల్‌ను పూర్తి చేయాలని విజయ్ శ్రీనివాస్‌తో సంభాషణలు జరిపినట్లు దర్యాప్తు సంస్థ గుర్తించింది.

వాస్తవానికి గత ఆగస్టు 8న థానేకు చెందిన ఫాతిమా మురాద్‌షేక్ అనే 23ఏళ్ల మహిళను అరెస్ట్ చేయడంతో డ్రగ్ దందా వ్యవహారం వెలుగుచూసింది. అనంతరం మహారాష్ట్రకే చెందిన మరో తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. చివరగా ఫైజల్‌ఖాన్‌ను అరెస్ట్ చేయడంతో హైదరాబాద్ లింక్ బయటపడింది. ఈక్రమంలోనే ఈనెల 5న చర్లపల్లి ప్రాంతంలో దాడి చేసి శ్రీనివాస్ విజయ్?తోపాటు మాదకద్రవ్యాల తయారీలో నిమగ్నమైన తానాజీ పండరినాథ్ పట్వారిని అరెస్ట్ చేశారు.2017లో నాచారం ప్రాంతంలో దువ్వూరి సుబ్రహ్మణ్యం అనే వ్యక్తి రెక్టిఫైడ్ స్పిరిట్ పరిశ్రమ ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి తీసుకున్నారు. అయితే కొంతకాలానికే అది శ్రీనివాస్ విజయ్ పేరు పైకి మారింది. కానీ నాచారానికి బదులుగా ఫ్యాక్టరీని చర్లపల్లికి మార్చి సరైన అనుమతులు లేకుండానే నిర్వహించారు. నాచారంలో నామమాత్రంగా కార్యకలాపాలు సాగిస్తూ చర్లపల్లిలో మాత్రం మాదకద్రవ్యాల దందాకు తెరలేపారు. మహారాష్ట్ర పోలీసులు దాడి చేసిన అనంతరం తెలంగాణ దర్యాప్తు సంస్థలు జరిపిన విచారణలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.రూ.12 వేల కోట్ల మాదక ద్రవ్యాలు లభ్యం! : ఈనెల 5న మహారాష్ట్ర పోలీసులు నిర్వహించిన దాడిలో రూ.12వేల కోట్ల విలువైన మాదకద్రవ్యాలు లభించాయనే ప్రచారం నేపథ్యంలో ఆ ఉదంతంపై



తెలంగాణ దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టాయి. కానీ అదంతా ప్రచారమే అని విచారణ క్రమంలో స్పష్టత వచ్చింది. రూ.11.58కోట్ల విలువైన మెపిడ్రోన్ మాత్రమే లభ్యమైనట్లు వెల్లడైంది. మహారాష్ట్రకు చెందిన మిరాబయందర్ వసాయ్ విరార్ కమిషనరేట్ పోలీసులు హైదరాబాద్‌లో నిందితులను అరెస్ట్ చేసిన అనంతరం 6న మల్కాజిగిరి కోర్టులో హాజరుపరిచి ట్రాన్సిట్ రిమాండ్‌పై తీసుకెళ్లారు. ఈ సందర్భంగా న్యాయస్థానానికి సమర్పించిన రిపోర్టులో మాత్రం తాము పట్టుకున్న మాదకద్రవ్యాల విలువ రూ.11.58కోట్లు మాత్రమే అని స్పష్టం చేశారు.అలాగే 35 వేల లీటర్లకు పైగా లభ్యమైన ముడి రసాయనాల విలువ సైతం రూ.29.94లక్షలుగా పేర్కొన్నారు. అలాగే రూ.1.55లక్షల విలువైన 5సెల్‌ఫోన్లు, రూ.4.57లక్షల విలువైన యంత్ర పరికరాలు, రూ.10లక్షల చొప్పున విలువైన డస్టర్, టాటాపంచ్ కార్లను స్వాధీనం

## ఉపాధి హామీ పథకంలో కొత్త రూల్స్

- ఒకరి కార్డ్‌పై మరొకరు నిరోధం



**టి మీడియా, సెప్టెంబర్ 13, ఢిల్లీ బ్యూరో :**
కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో అక్రమాలను అరికట్టేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇకపై ఉపాధి కూలీలు ఈకేవైసీ ద్వారా ఆధార్‌తో అనుసంధానం చేయబడతారు. ఒకరి బదులు మరొకరు పనిచేయడం నిరోధించబడుతుంది. అక్టోబర్ 1 నుండి ప్రయోగాత్మకంగా ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో అమలు చేయనున్నారు.ఉపాధి హామీ పథకంలో కొత్త రూల్స్..! అక్టోబర్ 1 నుంచి ఒకరి కార్డ్‌పై మరొకరు పనికి వస్తే..పల్లెల్లో చాలా మందికి కష్టకాలంలో ఆదుకునే పనిగా, కరువు పనిగా, మట్టిపనిగా పేరు తెచ్చుకున్న ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. అక్రమాలను అరికట్టేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. గతంలో కొంతమంది ఒకరి జాబ్‌కార్డుపై మరొకరు పని చేసేవారు. కానీ ఇకపై అలా చేయడానికి వీలు ఉండదు. ఇకపై ఉపాధి హామీ కూలీల ఈకేవైసీ తీసుకుని, ఆధార్‌తో అనుసంధానం చేస్తారు. దీనివల్ల ఒకరి బదులు మరొకరు హాజరైతే యాప్ అనుమతించదు.అక్టోబరు 1 నుంచి ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. మొదటగా ఒక్కో రాష్ట్రంలో రెండు జిల్లాలను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ఈ విధానం అమలు కానుంది. ఉపాధి హామీ పథకంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. జాబ్ కార్డు ఒకరి పేరు మీద ఉంటే, పనికి మరొకరు వస్తున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడానికి ఈకేవైసీ విధానం ఉపయోగపడుతుంది. ఈ విధానం ద్వారా పనికి వచ్చే వ్యక్తి ఆధార్ నంబర్ ను నమోదు చేస్తారు. దీంతో వేరే వాళ్లు పనికి రాకుండా అడ్డుకోవచ్చు.ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 70.73 లక్షల జాబ్ కార్డులు జారీ చేశారు. అయితే చాలామంది జాబ్ కార్డు ఉన్నవాళ్లు ఉపాధి పనులకు రావట్లేదు. వారి బదులు వేరే వాళ్లు వస్తున్నారు. వీరు హాజరు వేయించుకుని వెళ్లిపోతున్నారు. డబ్బులు మాత్రం జాబ్ కార్డు ఉన్న వ్యక్తి ఖాతాలో జమ అవుతున్నాయి. ఆ డబ్బులను క్షేత్రస్థాయి సిబ్బంది, శ్రామికులు పంచుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఏపీలో కూడా గతంలో దొంగ మస్టర్ల వ్యవహారం బయటికి వచ్చింది. అందుకే కేంద్రం ఈ కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. ఈ కొత్త విధానం వల్ల ఉపాధి హామీ పథకంలో అవినీతి తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## ఇంటర్ విద్యార్థులకు కొత్త నిబంధనలు

**- ముఖం చూపకపోతే నో అటెండెన్స్!**



**టి మీడియా, సెప్టెంబర్ 13 , ఆదిలాబాద్ :** ఇంటర్?లో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే కాలేజీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. దీనిని రాష్ట్ర స్థాయి అధికారులతో పర్యవేక్షిస్తున్న విషయం తెలిసిందే. ఇకపై విద్యార్థుల గైర్హాజరుపై నిఘా పెట్టనుంది. కాలేజీల్లో విద్యార్థుల హాజరు పెంచాలని నిర్ణయం తీసుకుంది. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ముఖ గుర్తింపు హాజరు అమలు చేయడానికి అధికారులు టీజీబీఐఈ ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను సిద్ధం చేశారు.

**రోజుకు రెండు సార్లు**
ఆదిలాబాద్ జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ప్రతీ సంవత్సరం ఇంటర్మీడియట్? ఫలితాల్లో జిల్లాలో వెనుకబాటు కనిపిస్తోంది. వరుసగా మూడు సంవత్సరాలు అట్టడుగు స్థానాలకే పరిమితం కావడం అందరినీ కలవరపెడుతోంది. స్టూడెంట్స్ నిత్యం కాలేజీలకు హాజరు అయితేనే చక్కగా చదువుకునేందుకు వీలు ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం భావించింది. ఈ మేరకు రూపొందించిన యాప్ ద్వారా నిత్యం ఉదయం, సాయంత్రం స్టూడెంట్స్ హాజరు నమోదు చేస్తారు.ప్రస్తుతం జిల్లాలో విద్యార్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ముఖ గుర్తింపు హాజరుతో స్టూడెంట్ హాజరు కాకపోతే వారి తల్లిదండ్రుల సెల్ ఫోన్?కు సందేశం వెళ్తుంది. ఈ హాజరును ప్రిన్సిపల్, డీఐఈవో, రాష్ట్ర అధికారులు పర్యవేక్షణ చేస్తారు. విద్యార్థులు ఎవరైనా వరుసగా 4,5 రోజులు కాలేజీకి రాకపోతే నేరుగా ఫోన్ చేసి మాట్లాడతారు. వారం రోజులు హాజరు కాకుంటే స్టూడెంట్స్ తమ తల్లిదండ్రులను కళాశాలకు తీసుకొని వచ్చి సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

**రిజిస్ట్రేషన్ ఎలా చేయాలంటే?**
విద్యార్థుల హాజరు నమోదు విధానంపై ఆయా కాలేజీల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, డీఐఈవోలకు ట్రైనింగ్? ఇచ్చారు. స్మార్ట్‌ఫోన్ ప్లేస్టోర్ నుంచి టీజీబీఐఈ ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ చేసుకోగానే ప్రిన్సిపల్స్, అధ్యాపకులకు లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌ను ఇస్తారు. అధ్యాపకులు యాప్‌ను ఓపెన్ చేయగానే వారు ప్రతీ రోజూ ఉదయం బోధించే తరగతి విద్యార్థుల వివరాలు కనిపిస్తాయి. స్టూడెంట్? పేరుపై క్లిక్ చేయగానే కెమెరా ఆన్ అవుతుంది. వెంటనే స్టూడెంట్ ముఖంపై క్లిక్ చేయగానే అతని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుంది.

**అన్ని కళాశాలల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాం**
ప్రభుత్వ కాలేజీల్లో స్టూడెంట్? హాజరు పెంచేందుకు ఇంటర్మీడియట్ బోర్డు ముఖ గుర్తింపు విధానాన్ని ప్రవేశపెట్టిందని కుమురంభీం డీఐఈవో కల్యాణి అన్నారు. దీంతో స్టూడెంట్? తప్పనిసరిగా కాలేజీలకు హాజరవుతారని తెలిపారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చునని, హాజరు కాని విద్యార్థుల సమాచారం తల్లిదండ్రులకు వెళ్తుందని, ముఖ గుర్తింపు హాజరు కోసం ఇప్పటికే అన్ని కళాశాలల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించామని వివరించారు.

## 2026 జూన్ నాటికి భోగాపురం ఎయిర్‌పోర్ట్

- కేంద్రమంత్రి రామ్మోహన్



**టీ మీడియా, సెప్టెంబర్ 13, భోగాపురం :**
ఏపీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న భోగాపురం ఎయిర్?పోర్ట్?ను? కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సందర్శించారు. అక్కడ జరుగుతున్నటువంటి పనులను పరిశీలించి అనంతరం సంబంధిత అధికారులు, ఇంజనీర్లతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం అనంతరం కేంద్రమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు.2026 జూన్ నాటికి అందుబాటులోకి: భోగాపురం ఎయిర్?పోర్టును ఉద్దేశించి మంత్రి రామ్మోహన్? నాయుడు మాట్లాడుతూ ఇప్పటివరకు 86% శాతం ప్రాజెక్టు పూర్తయిందని ఈ సందర్భంగా వెల్లడించారు. వర్క్ ప్రెసెన్స్ అనుకున్న దాని కంటే పది శాతం అడ్వాన్స్ గా ఉన్నామనీ స్పష్టం చేశారు. 2026 జూన్ నాటికి ఎయిర్ లైన్స్ ఆపరేషన్స్ ప్రారంభమవుతాయనీ, అదే విధంగా ఇప్పటికే కాలిబ్రేషన్ టెస్ట్ విజయవంతంగా పూర్తయిందని తెలిపారు.అంతేకాకుండా ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం నుంచి ఎయిర్పోర్టుకు రోడ్డు కనెక్టివిటీ కూడా స్టార్ట్ అయిందనీ, అది కూడా వచ్చే ఏడాది మార్చి ఏప్రిల్ నాటికి పూర్తవుతుందని వివరించారు. అదే విధంగా అంతర్జాతీయంగా భోగాపురం ఎయిర్ పోర్ట్?కు ఇంటర్నేషనల్ ఎయిర్లైన్స్ కనెక్టివిటీని పెంచుతామనీ తద్వారా దేశంలోనే అత్యంత సుందరమైన ఎయిర్?పోర్టుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జాతికి అంకితం చేస్తామని కేంద్ర ఎంపీ రామ్మోహన్?నాయుడు పేర్కొన్నారు.

**రెండు దశల్లో విమానాశ్రయ నిర్మాణం**
రెండు దశల్లో భోగాపురం విమానాశ్రయం నిర్మాణ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రూ.4,592 కోట్ల వ్యయంతో తొలి దశలో 22 ఏరో బ్రిడ్జ్‌లు, 81,000 చదరపు మీటర్ల టెర్మినల్ బిల్డింగ్ నిర్మించనున్నారు. 2,203 ఎకరాల్లో విమానాశ్రయం విస్తీర్ణం పూర్తి చేయనున్నారు. ఇతర అవసరాలకు సైతం తాజాగా మరో 500 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఒక్కొక్కటి సరాసరి 3.8 కిలోమీటర్ల పొడవుతో రెండు రన్‌వేలను నిర్మిస్తున్నారు. ఏటా ప్రయాణికులు ఆరంభంలో 60 లక్షలమంది ఉండగా, అంచెలంచెలుగా ఈ సంఖ్య నాలుగు కోట్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు.విశాఖపట్నం పోర్టు నుంచి భోగాపురం చేరుకునేలా: భోగాపురం విమానాశ్రయానికి విశాఖపట్నం నుంచి ప్రయాణికులు కేవలం 45 నిమిషాల్లో చేరుకునేందుకు వీలుగా ఉండేందుకు సంకల్పించిన బీచ్ కారిడార్ నిర్మాణ ప్రతిపాదన గత ప్రభుత్వ హయాంలో ముందుకు సాగలేదు. ప్రస్తుతం దాదాపు రూ.2,800 కోట్ల వ్యయంతో భూ సేకరణ, రహదారి విస్తరణ పనులకు సంబంధించిన డీపీఆర్?ను సైతం అధికారులు సిద్ధం చేశారు. విశాఖ పోర్టు నుంచి భీమిలి మీదుగా మూలకొద్ది వద్ద గోస్తనీ నదిపై బ్రిడ్జిపై నిర్మించి భోగాపురం సకాలంలో చేరుకునే విధంగా బీచ్ కారిడార్‌కు అడుగులు పడుతున్నాయి.

## నేపాల్‌లో శాంతికి భారత్ కట్టుబడి ఉంది

**సుశీలా కార్కీకి ప్రధాని మోదీ అభినందనలు**




**టి మీడియా, సెప్టెంబర్ 13, ఢిల్లీ బ్యూరో:** హింసాత్మక అల్లర్ల తర్వాత నేపాల్ తాత్కాలిక ప్రధానమంత్రిగా ఎన్నికైన జస్టిస్ సుశీలా కార్కీకి ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. పొరుగుదేశంలో శాంతి పునరుద్ధరణ, పురోగతితో పాటు నేపాల్ ప్రజల శ్రేయస్సుకు భారత్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ మేరకు శనివారం ఉదయం మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.అయితే సుశీలా కార్కీకి భారత్?తో మంచి అనుబంధమే ఉంది. ఉత్తర్?ప్రదేశ్‌లోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఆమె, ఇటీవల ఓ ఇంటర్వ్యూలో భారత్‌తో సంబంధాల గురించి మాట్లాడారు. ఆ సమయంలో మోదీ ప్రస్తావన రాగా, ఆయనకు ముందుగా నమస్కారం అని చెబుతానని అన్నారు. భారత ప్రధానిపై తనకు చాలా మంచి అభిప్రాయం ఉందని చెప్పారు.ఇరువురి మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని కార్కీ పేర్కొన్నారు. భారత్- నేపాల్ మధ్య సంబంధాలకు ఒక చరిత్ర ఉందని ఆమె తెలిపారు. భారత్ అన్ని సమయాల్లో నేపాల్‌కు అండగా ఉందని గుర్తుచేశారు. అయితే, వంటగదిలో గిన్నెలు ఉన్నచోట చప్పుడు సహజమే అన్న సుశీల కార్కీ, ఇప్పుడు కూడా అదే జరుగుతోందని వ్యాఖ్యానించారు.అయితే ఇరు దేశాల ప్రభుత్వాల మధ్య భిన్నాభిప్రాయాలు సహజమేనని తెలిపారు. కానీ రెండు దేశాల ప్రజల మధ్య మాత్రం ప్రేమపూర్వక సంబంధాలు ఉన్నాయని చెప్పారు. తమ బంధువులు, పరిచయస్థులు ఎంతోమంది ఆ దేశంలో ఉన్నారని కార్కీ వెల్లడించారు. ఈ సందర్భంగా బెనారస్ యూనివర్సిటీలో చదువుకున్న రోజులను కూడా ఆమె గుర్తుచేసుకున్నారు.

**నేపాల్ పరిస్థితి ఎలా ఉంది?**
అటు నేపాల్‌లో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. రాజధాని కాఠ్‌మాండూ సహా దేశంలోని ఇతర ప్రాంతాల్లో విధించిన కర్ఫ్యూ, ఇతర ఆంక్షలను సైన్యం వెనక్కి తీసుకుంది. రోజువారీ పనులను చేసుకునేందుకు ప్రజలకు అనుమతిస్తున్నారు. కొన్ని రోజులుగా మూతపడి ఉన్న దుకాణాలు, కూరగాయలు మార్కెట్లు, షాపింగ్ మాళ్లు తెరుచుకున్నాయి. రోడ్లపై వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. కాలిపోయిన ప్రభుత్వ కార్యాలయాలకు మరమ్మతులు చేస్తున్నారు. ఆందోళనకారులు పారవేసిన వస్తువుల తొలగింపు కొనసాగుతోంది. కాగా, విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్ సుశీలా కార్కీ శుక్రవారం 9.30 గంటలకు ఆమె ప్రమాణం చేసి, బాధ్యతలు చేపట్టారు. మహిళలెవరూ ఇంతవరకు నేపాల్‌కు ప్రధానిగా లేరు. ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన తొలి, ఏకైక మహిళగానూ జస్టిస్ సుశీల నిలిచారు. ఆపద్ధర్మ ప్రభుత్వం ఎవరి ఆధ్వర్యంలో ఏర్పడాలనే అంశంపై జెన్ జడ్ ఆందోళనకారులు, సైన్యాధిపతి, అధ్యక్షుడు పౌడెల్ మధ్య సుదీర్ఘ చర్చలు సాగాయి. జస్టిస్ సుశీల పేరును ఆందోళనకారులు ప్రతిపాదించారు.ఆ చర్చల్లో ఒప్పందం మేరకు తొలి క్యాబినెట్ సమావేశంలోనే ఆమె పార్లమెంటు రద్దుకు సిఫార్సు చేయాల్సి ఉంది. దీంతో కొద్దిమంది మంత్రులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆమె. ఆ వెంటనే కేబినెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఒప్పందం మేరకు పార్లమెంటు రద్దు చేశారు. 2026 మార్చి 21వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అందుకు గాను ఇప్పటికే ఏర్పాట్లు మొదలయ్యాయి.సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై, అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో కొత్త సారథిని ఎన్నుకునేందుకు జనరేషన్-జెడ్ ఉద్యమకారులు ప్రయత్నాలు చేశారు. రేసులో మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి సహా కాఠ్‌మాండూ మేయర్ బాలేంద్ర షా, విద్యుత్తు బోర్డు మాజీ సీఈవో కుల్మన్ ఘీషింగ్ పేర్లను పరిశీలించినప్పటికీ, చివరకు మాజీ చీఫ్ జస్టిస్ వైపే మొగ్గు చూపారు.

## నిర్వహణపై నిర్ణయాధికారం మాదే

**సుప్రీంకోర్టులో ఈసీ కౌంటర్ అఫిడవిట్**



**టి మీడియా, సెప్టెంబర్ 13, ఢిల్లీ బ్యూరో :**
నిర్ణీత కాల వ్యవధుల్లో దేశవ్యాప్తంగా 'ఓటర్ల జాబితా సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్వహించాలనే ఆదేశాలు జారీ అయితే తమ ప్రత్యేక అధికార పరిధికి విఘాతం కలుగుతుందని సుప్రీంకోర్టుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. 'ఓటర్ల జాబితా సమగ్ర సవరణ'కు సంబంధించిన విధానంపై పూర్తి విచక్షణతో స్వతంత్రంగా నిర్ణయాన్ని తీసుకునే అధికారం తమకు ఉందని పేర్కొంది. ఈ విషయంలో ఇతర సంస్థలతో నిమిత్తం లేకుండా పనిచేసే స్వేచ్ఛ తమకు ఉందని ఈసీ చెప్పింది. ఈ మేరకు వాదనలతో సుప్రీంకోర్టులో కౌంటర్ అఫిడవిట్‌ను ఎన్నికల సంఘం దాఖలు చేసింది. దేశవ్యాప్తంగా నిర్ణీత కాల వ్యవధుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించాలని ఈసీకి ఆదేశాలు ఇవ్వాలంటూ అడ్వకేట్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. ప్రత్యేకించి ఎన్నికలకు ముందు తప్పకుండా దేశమంతటా ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. ఈ పిటిషన్‌లోని వాదనలను కౌంటర్ చేస్తూ తాజాగా ఈసీ కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేసింది.

**ఆ టైమింగ్స్ మేమే నిర్ణయిస్తాం**
ఓటరు జాబితాల సవరణ ప్రక్రియతో ముడిపడిన ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు తమకు రాజ్యాంగపరమైన, చట్టపరమైన అధికారాలు ఉన్నాయని అఫిడవిట్‌లో ఈసీ ప్రస్తావించింది. 'ప్రజాప్రాతినిధ్య చట్టం - 1950'లోని సెక్షన్ 21 ప్రకారం ఓటర్ల జాబితాల తయారీ, సవరణ ప్రక్రియ తమ పరిధిలోనే జరుగుతుందని సుప్రీంకోర్టుకు ఎన్నికల సంఘం తెలిపింది. వాటిని ఎప్పుడు నిర్వహించాలనేది నిర్ణయించే అధికారాన్ని సెక్షన్ 21 తమకు కల్పించిందని పేర్కొంది. నిర్ణీత వ్యవధుల్లో ఓటర్ల జాబితాల తయారీ, సవరణ ప్రక్రియలను చేపట్టాలనే నిబంధనేదీ సెక్షన్ 21లో లేదని ఈసీ చెప్పింది. ప్రతీ సార్వత్రిక లేదా అసెంబ్లీ ఎన్నికకు ముందు, ఉప ఎన్నికకు ముందు ఓటరు జాబితాల సవరణ చేపట్టాలనే సాధారణ నిబంధన మాత్రమే అందులో ఉందని గుర్తుచేసింది. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్ -1960లోని 'రూల్ 25' ప్రకారం ఓటరు జాబితాల సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణపై నిర్ణయం తీసుకునే విచక్షణాధికారం తమకే ఉందని ఈసీ వాదించింది. ఈనేపథ్యంలో అడ్వకేట్ అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని సుప్రీంకోర్టును ఎన్నికల సంఘం కోరింది.

**ఆర్టికల్ 324 ప్రకారం ...**
దేశ పార్లమెంటు, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలను నిర్వహించేందుకు, ఓటరు జాబితాల తయారీకి, వాటి తయారీ ప్రక్రియను పర్యవేక్షించడంతో పాటు నియంత్రించేందుకు ఈసీకి రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 అధికారాన్ని ఇస్తోంది. ఈ అంశాలపై ఈసీకి ఉన్న అధికారాల గురించి చాలాసార్లు సుప్రీంకోర్టు ఆదేశాలు, తీర్పుల్లోనూ ప్రస్తావించారు. ఎన్నికలకు సంబంధించిన వ్యవహారాల్లో చట్టపరమైన ప్రస్తావనలు లేని అంశాలపైనా ఈసీకే అధికారం దక్కుతుందని గతంలో సుప్రీంకోర్టు చెప్పిన దాఖలాలు ఉన్నాయి. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ సరిగ్గా జరిగిందా? లేదా? అనేది కూడా ఈసీయే నిర్ణయించగలదు" అని సుప్రీంకోర్టులో ఈసీ వాదనలు వినిపించింది.

## యూరియా సరఫరాకు వెబ్‌సైట్ పద్ధతి

నమోదు చేస్తారు. దీనివల్ల ఇష్టానుసారంగా యూరియా బస్తాలు తీసుకెళ్లే అవకాశం ఉండదు. యాసంగిలో నాలుగు లక్షల ఎకరాలు సాగు చేయవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దానికి తగ్గట్టుగా యూరియాను కట్టుదిట్టంగా సరఫరా చేయాలనే లక్ష్యంతో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. దీనివల్ల యూరియా సంచిలు పక్కదారి పట్టే అవకాశం ఉండదు.

**డీలర్లకు తర్ఫీదు**
ఎరువుల అమ్మకాలు జరిపే సహకార సంఘాలు, రైతు ఆగ్రోస్ సేవా కేంద్రాలతో పాటు ప్రైవేటుగా అమ్మకాలు చేసే డీలర్లకు వెబ్‌సైట్ నిర్వహణపై ఈనెల చివరి వారంలో ట్రైనింగ్?ను ఇవ్వనున్నారు. సులువుగా ఏ రకంగా నిర్వహించాలనే అంశంపై అవగాహన కల్పిస్తారు. నాగర్? కర్నూల్ జిల్లాలో రెండు వందల మంది వరకు ఎరువుల విక్రేతలు ఉన్నారు. వారందరికీ తర్ఫీదును ఇస్తారు. దీనిపై జిల్లా వ్యవసాయాధికారి యశ్వంత్‌రావు మాట్లాడుతూ వెబ్‌సైట్‌ను సిద్ధం చేశామని, జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకుని అక్టోబరు 1వ తేదీ నుంచి అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి బస్తాకు లెక్క దొరుకుతుందని ఆయన వివరించారు. పక్కదారికి అవకాశం ఉండదని తెలిపారు.